క్లుప్తంగా

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

చౌటుప్పల్ : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 14నుంచి 20వరకు నిర్వహించనున్న సమరభేరి సైకిల్‌యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం ఏసీపీ కార్యాలయంలో స్థానిక సీఐ మన్మథకుమార్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగుల మోజులో పడి యువత తమ జీవితాలను బలి చేసుకోవద్దన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. డీవైఎఫ్ఐ సమరభేరీ సైకిల్‌యాత్రకు సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ యాదవరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, నాయకులు యానాల రాజశేఖర్‌రెడ్డి, నరేష్, లక్ష్మీపతి, ప్రకాష్, మహేష్, వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మిరియాల వనమారాజు



ఆలేరురూరల్ : ఆలేరు బార్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మిరియాల వనమారాజు, ఉపాధ్యక్షుడిగా తుంగ హరికృష్ణ, కార్యదర్శిగా చాంద్ పాషా, సహాయ కార్యదర్శులుగా రావుల రవీందర్, కోశాధికారి పారునది రవికుమార్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన సభ్యులను పలువురు న్యాయవాదులు శాలువాతో సన్మానించారు.

సమాజ సేవలో ముందుండాలి

మోత్కూరు : ప్రతిఒక్కరూ సమాజ సేవలో ముందుండాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి అన్నారు. మోత్కూరుకు చెందిన రాపోలు సుగుణమ్మ శేషాద్రి పేరుతో ఏర్పాటైన ఎడ్యుకేషనల్ చారిట్రబుల్ ట్రస్టును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మోత్కూరుకు చెందిన అంబోజి రామ్మూర్తి కూతురు నేహా ఇంజనీరింగ్ చదువుల కోసం రూ.20 వేలు, అంగడీబజార్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో సీసీ సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.25 వేలను ట్రస్టు నిర్వాహకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు రాపోలు సుగుణమ్మ, పరంధాములు, సుదర్శన్, వెంకన్న, ఫీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జినుకల కనకయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

రాజాపేట : రాజ్యాంగాన్ని పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ అన్నారు. మండలంలోని పుట్టగూడెం గ్రామంలో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఎస్టీసెల్ నాయకులు రాంజీ నాయక్ చౌహాన్, నాయకులు ఇంజ నరేష్, కేదారి, రవీందర్ నాయక్, నర్సిరెడ్డి, బక్కులు తదితరులు పాల్గొన్నారు.

'త్రిఫ్ట్'ను పునరుద్ధరించాలి

మోత్కూరు : త్రిఫ్ట్ పథకాన్ని పునరుద్ధరించాలని పద్మశాలి సంఘం అధ్యక్షుడు కూరపాటి రాములు అన్నారు. మున్సిపల్ కేంద్రంలో శనివారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు ఎలగందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పసునూరు యాదయ్య, నాయకులు పసునూరు రమేష్, జెల్ది సత్యనారాయణ, బిరుదు శ్రీను, తాటి కరుణాకర్, వెంకటేషం పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల వద్ద పీఎం మోదీ ఫొటో పెట్టాలి

వలిగొండ : గ్రామాల్లోని రేషన్ దుకాణాల వద్ద పీఎం నరేంద్ర మోదీ ఫొటో పెట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏలే చంద్రశేఖర్ , కొప్పుల యాద రెడ్డి, కందుల తానేష్ , మంద నరసింహ, లోడ లింగస్వామి, మారోజు అనిల్ కుమార్ , ఎలిమినేటి వెంకటేశం, నాగరాజు, వెంకటేశం పాల్గొన్నారు.

పీఎం మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం పీఎం నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యంలో యూనిట్‌కు ఐదు కిలోల బియ్యాన్ని కేంద్ర మే ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, నాయకులు బండారు సత్యనారాయణ, మజ్జిగ నరేష్, అంబోజు అంజయ్య, లోడి వెంకటయ్య, రాగటి మత్స్యగిరి పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట స్టేజీ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 10 నుంచి నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, బిల్ల బంగారురెడ్డి, బూరుగు వెంకటేష్, కోల జహంగీర్, బూరుగు రమేష్, సత్యనారాయణ, వల్లందాసు మధు, సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

జిల్లా వ్యాప్తంగా భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరిటౌన్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



మోటకొండూర్ : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



అడ్డగూడూరు : జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు



భూదాన్‌పోచంపల్లి : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చౌటుప్పల్ : బీజేపీ ఆధ్వర్యంలో..



ఆలేరురూరల్ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



వలిగొండ : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..



రామన్నపేట : జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం)లో..



బీబీనగర్‌లో..



గుండాలలో..



యాదగిరిగుట్టలో..



రాజాపేట : రఘునాథపురంలో..



బొమ్మలరామారంలో..



భువనగిరిటౌన్ : జిల్లా గ్రంథాలయంలో..

ధనార్జనే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన

యాదగిరిగుట్ట: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ధనార్జనే ధ్యేయంగా పాలన సాగిస్తుందని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి విద్యార్థి, యువజన, సోషల్ మీడియా, పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అధ్వర్యంలో చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గంగుల శ్రీనివాస్, పాలగాని వెంకటేష్ గౌడ్, పిన్నపునేని నరేందర్‌రెడ్డి, సట్టు తిరుమలేశ్, బొట్ల యాదయ్య, ఎండీ ఖలీల్, బీసు చందర్ గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బీకూ నాయక్, రవీందర్ గౌడ్, గ్యాదపాక నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, రమేశ్, శ్రీకాంత్, బీసు కృష్ణంరాజు, ఎండీ ఆజ్జు, భాస్కర్ గౌడ్, పన్నాల నవీన్ రెడ్డి, ముక్కెర్ల సతీశ్ యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు : ఎమ్మెల్యే

అడ్డగూడూరు : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంలో, చౌల్లరామారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకుని ప్రభుత్వం అందించే మద్దతు ధర ఏ- గ్రేడ్ రూ.2320, బి-గ్రేడ్ రూ.2300లను పొందాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కావాల్సిన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. చౌల్లరామారం- అడ్డగూడూరు స్టేజీ వద్ద బస్సులు ఆపడం లేదని బస్సు ప్రయాణం ఇబ్బందిగా ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి అడ్డగూడూరు స్టేజీ వద్ద రిక్వెస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జోజికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏఓ పాండురంగాచారి, ఆర్ఐ ఉంపేదర్ సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు విద్యాసాగర్, చిత్తలూరి సోమన్న, యాదగిరి, ప్రసాద్, వీరలక్ష్మి, లక్ష్మి, సుజాత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు

మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

భువనగిరిటౌన్ : మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11 నుంచి 14 వరకు రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామనే నినాదంతో గ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, లీల, వెంకటేష్, కొండపురం యాదగిరి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భూదాన్‌పోచంపల్లి : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గోరెటి రాములు, ఎండీ ఇమ్రాన్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేరాల లింగయ్య, గౌరవ అధ్యక్షులుగా చేరాల చిన్ననర్సింహ, పెద్ద యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా కొత్త నరేశ్, సహాయకార్యదర్శిగా రామచర్ల సందెయ్య, కోశాధికారిగా పోతగల్ల బాలరాజుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి లక్ష్మయ్య, నర్సింహ, బాలయ్య, రమేశ్, పోషయ్య పాల్గొన్నారు.

'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలి

ఆలేరురూరల్ : ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ అధ్యక్షతన ప్రజా సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్, ప్రజా సంఘాల నాయకులు మామిడాల బిక్షపతి, గోద శ్రీరాములు, ఇక్కిరి సహదేవ్, చెక్క వెంకటేష్, కళ్లెపు అడివయ్య, బేజాడి కుమార్, ఇక్కిరి శ్రీనివాస్, కిష్టయ్య, పూల నగయ్య, కళ్లె కృష్ణ, ఆర్.సీత, గడ్డం నాగరాజు, సత్యనారాయణ, సిద్దేశ్వర్, మురళి, కొమరయ్య, గోపాల్‌రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

మోత్కూరు : ఈ నెల 6నుంచి 13వ తేదీ వరకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, కోకన్వీనర్ కూరాకుల వెంకన్న అన్నారు. శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 10, 11, 12 తేదీల్లో గావ్ చలో, బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ, జమిలి ఎన్నికల గురించి ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షురాలు చాడ మంజూల అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కమిటీ అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్, నాయకులు కె. నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, దొంతి నర్సింహా రెడ్డి, ఎడ్ల రాము, గుంటి సతీష్, సజ్జనం మనోహర్, తిరుమలేష్, జినుకల దశరథ, కృష్ణ యాదవ్, జక్కా మోహన్‌రెడ్డి, శ్రీధర్ గౌడ్, కమ్మగాని సైదులు, గణేష్, శివప్రసాద్, టంగుటూరి వెంకన్న, కడమంచి సైదులు, మరాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవి

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదిజాంబవ కుల సంఘం సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుక్క రమేశ్, ఉపాధ్యక్షుడిగా కుక్క బాలయ్య, ప్రధానకార్యదర్శిగా కుక్క భిక్షపతి, కోశాధికారిగా శంకరయ్య, గౌరవ అధ్యక్షుడిగా కుక్క స్వామి, కె. బుచ్చయ్య, గౌరవ సలహాదారులుగా కుక్క దానయ్య, కుక్క బాలయ్య ఎన్నికయ్యారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

యాదగిరిగుట్ట రూరల్: రేషన్ కార్డుదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని మల్లాపురం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చేపూరి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం యాదగిరి, సురేష్, వెంకటేష్, భిక్షపతి, పల్లెపాటి ప్రభాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రజకులకు రక్షణ చట్టం రూపొందించాలి

రామన్నపేట : రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం రూపొందించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆవనగంటి స్వామి డిమాండ్ చేశారు. ఈ నెల 8న రామన్నపేటలో నిర్వహించే రజకవృత్తిదారుల సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యుడు బొడ్డుపల్లి లింగయ్య, కొండూరు శంకర్, పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్, బాసాని శ్రీను, కొండ్రాతి కాశయ్య, బాసాని దుర్గమ్మ, ఆవనగంటి గోపాలు, పాపయ్య, భిక్షం, మహేష్, మల్లేశం పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

భువనగిరిటౌన్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు అన్నారు. శనివారం భువనగిరిలో గోపి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి, మమత, కోశాధికారి ముత్యాలు, జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, రాజగోపాల్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ దీపాల వెలుగుల్లో అంబేడ్కర్ విగ్రహం



భువనగిరిటౌన్ : అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని విద్యుత్ లైట్లతో అలంకరించారు.ఆ వెలుగుల్లో అంబేడ్కర్ చౌరస్తా మెరిసి పోతుంది. ఆయన జీవిత చరిత్రకు సంబంధించిన ఫొటోలు సైతం ఏర్పాటు చేశారు.

రూ.20 కోట్లతో వ్యక్తి పరార్!

బీబీనగర్ : మండలానికి చెందిన ఓ వ్యక్తి కాస్మోటిక్ వ్యాపారం పేరుతో పెట్టుబడులు పెట్టించి, వచ్చిన డబ్బుతో హుడాయించినట్లు సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపుల్లో వైరల్ అవుతోంది. వ్యాపారంలో పెట్టుబడి పెడితే 4 శాతం లాభం ఇస్తానని నమ్మబలికి ప్రజల నుంచి రూ.20 కోట్లు వసూల్ చేశాడంటూ ప్రచారం జరుగుతోంది. మేడ్చల్ జిల్లా కీసర పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైనట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఆ వ్యక్తి తప్పిపోయినట్లు 20 రోజుల క్రితం అతని కుటుంబసభ్యులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

మురుగు పారదు... కంపు వదలదు

గుండాల : మండలకేంద్రంలో ప్రధాన రహదారి వెంట ఉన్న మురుగు కాలువ వ్యర్థాలతో నిండి దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. రోజుల తరబడి కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించకపోవడంతో దుర్వాసన వస్తుందని పలువురు వాపోతున్నారు. దీంతో దోమలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదా రాన్ని తొలగించి మురుగునీరు పారేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారం

రాములోరి కల్యాణానికి 'గోటి' తలంబ్రాలు సిద్ధం



గోటితో వలిచిన తలంబ్రాలను ప్యాకెట్లలో నింపుతున్న మహిళా భక్తులు

చౌటుప్పల్ : శ్రీరామ నవమి సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవానికి గోటితో తయారు చేసిన తలంబ్రాలు సిద్ధమయ్యాయి. సుమారు వందేళ్లుగా ఆలయంలో రాములోరి కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా శ్రీరామనవమి వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది. వేడుకల్లో భాగంగా ఆలయంలో నాలుగు రోజులుగా మహిళా భక్తులు వడ్లను గోటితో వలిచి తలంబ్రాలను తయారు చేసి తమ భక్తిని చాటుకున్నారు.. ఆలయంలో జరిపే శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలనే వినియోగించడం ఆనవాయితీగా వస్తోందని భక్తులు తెలిపారు. గోటితో వలిచిన తలంబ్రాలను కల్యాణానికి వచ్చిన భక్తులకు ప్యాకెట్ల రూపంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

'నవమి' వేడుకలు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం విష్వక్సేనపూజ, ధ్వజారోహణం, దీక్షాధారణ, దేవతాహ్వానం అఖండ దీపారాధన, మూలవర్యులకు అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ధర్మకర్తలు గుర్రం వెంకటేశం, కాంశెట్టి చంద్రశేఖర్, వర్కాల వెన్నెల, తూర్పాటి నర్సింహ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న పురోహితులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం తుమ్మల సుజాత-నర్సిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలో మాజీ సర్పంచ్‌లు యాస లక్ష్మారెడ్డి, జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, మురళీధర్‌రెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్, కందడి అనంతరెడ్డి, పాశం వినోద, ఉప్పలయ్య, ధనలక్ష్మి, కాశీనాథ్, చెరుకు విష్ణు పాల్గొన్నారు.

చదువులో రాణించాలి

రామన్నపేట : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని కేతేపల్లి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ తిరుగుడు మమతామల్లికార్జున్ అన్నారు. మండలకేంద్రంలోని వివేకానంద హైస్కూల్ లో జరిగిన పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాంటెండెంట్ తిరుగుడు మల్లికార్జున్ ఉపాధ్యాయులు మల్లేశం, అస్మా పాల్గొన్నారు.